యువ వెలుగు

యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక

www.yuvavelugu.com | Epaper.yuvavelugu.com | yuvavelugu tv

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 08 బుధవారం, సెప్టెంబర్ 09, 2026 , పేజీలు - 04 వెల: 2/-

యువ వెలుగు
తెలుగు దిన పత్రికలో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను
PRESS
మండలం | నియోజకవర్గం | జిల్లా
వారీగా రిపోర్టర్లు కావలెను
9908 502 602

# కేసీఆర్ హత్యకు కుట్రలు : కేటీఆర్



- ఎర్రవెల్లి టూ బోయిన్‌పల్లివరకు రాజకీయ కాక
- కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించిన కాంగ్రెస్ నేతలు
- అడ్డుకున్న పోలీసులు..?మాజీ సీఎం వ్యవసాయ క్షేత్రం చుట్టూ పహారా
- కేసీఆర్‌కు రక్షణగా కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు
- రెండు పార్టీల పరస్పర నిరసనలతో ఉద్రిక్తత
- బీఆర్ఎస్ ముఖ్యనేతలను అరెస్టు చేసిన పోలీసులు
- పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు,
- తదితరులు..సాయంత్రానికి విడుదల
- పాలక, ప్రతిపక్షాలకు వేర్వేరు నిబంధనలా?: హరీశ్‌రావు

**హైదరాబాద్: సెప్టెంబర్ 08 :** అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బ్లాక్ టీషర్ట్స్‌తో మొదలెట్టిన నిరసన.. అటు ఇటు తిరిగి చివరకు మంగళ వారం కేసీఆర్ ఫామ్‌హోస్‌ను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ముట్టడించే వరకు వెళ్లింది. ఇరుపార్టీల కార్యకర్తల ఆందోళనలతో ఎర్రవెల్లి రణక్షేత్రంగా మారింది. దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రాన్ని ముట్టడించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎర్రవెల్లికి తరలివచ్చారు. మర్కుక్ మండలం వరదరాజ్‌పూర్ గ్రామం వైపు నుంచి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఫామ్‌హౌస్ వైపు కదిలారు. పార్టీ జెండాలు పట్టుకుని, డప్పుల మోతల మధ్య కార్యకర్తలు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. 'కేసీఆర్ డౌన్ డౌన్' అంటూ ఎర్రవల్లి పరిసరాలు రాజకీయ నినాదాలతో మార్మోగాయి. కాగా వరదరాజపూర్ చౌరస్తాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు పోటాపోటీగా రేవంత్‌రెడ్డి, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. **భారీగా పోలీసుల మోహరింపు** కాంగ్రెస్ కార్యకర్తలు ఫామ్‌హౌస్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిరసనకారులు ముందుకు వెళ్లకుండా పోలీసులు పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. **గజ్వేల్‌లో సైతం ఉద్రిక్తత** కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు, పార్టీ శ్రేణులు గజ్వేల్ నుంచి డప్పులతో ఫామ్ హౌస్ వైపు పెద్దఎత్తున బయల్దేరారు. దాంతో పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అలాగే కేసీఆర్‌కు రక్షణగా వెళ్తున్న మిగతా2లో...




## మీ తల్లిని కాదు.. నా తల్లిని అన్నారు

- ఆవేశం మీకు కాదు.. నాకుండాలి హరీశ్‌రావుపై స్పీకర్ ఆగ్రహం
- మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సమాధానం ?చెప్పాలన్న బీఆర్ఎస్
- ఘటనపై పూర్తి నివేదిక కోరామన్న శ్రీధర్ బాబు
- నివేదిక వచ్చిన తర్వాత చర్యలుంటాయన్న స్పీకర్
- స్పీకర్ పై వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలన్న కాంగ్రెస్
- స్పీకర్ అంటే తమకు చాలా గౌరవం ఉందన్న హరీశ్ రావు
- తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి అలా మాట్లాడలేదు
- స్పీకర్ అలా భావిస్తే విచారం వ్యక్తం చేస్తున్నామన్న హరీశ్
- పోలీసులపై కేటీఆర్ దాడి చేశారన్న మంత్రి సీతక్క
- ఈ వివాదాలను ఇంతటితో ఆపాలన్న ఏలేటి
- శాసన సభలోవాడీ వేడి చర్చ

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..



**హైదరాబాద్ 08 :** తెలుగు రాష్ట్రా ల్లో మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, ఉరు ములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హె చ్చరించింది. తెలంగాణలో అనేక జిల్లాల్లో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్, ఉత్తర జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకా శం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు, ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మత్స్య కారు లు తీరప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026

- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి




## ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌లకు సస్పెన్షన్

● సెషన్ మొత్తానికి సస్పెన్షన్ వేటు ● ఇద్దరు ఎమ్మెల్సీలపై చర్యలకు తీర్మానం




## స్పీకర్‌ను పరామర్శించిన సీఎం రేవంత్..




## శాఖలను సమూలంగా మార్చాలని అధిష్టానానికి చెప్పా...

- నాకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్టానం నిర్ణయం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి




## తెలంగాణలో 17 మంది డిఎస్పిల బదిలీ



# మీ తల్లిని కాదు.. నా తల్లిని అన్నారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 08** :రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం ఉదయం జరిగిన ఘటనలపై మంగళవారం కూడా సభలో వాగ్యుద్ధం జరిగింది. ఆవేశం మీకు కాదు.. నాకు ఉండాలి అంటూ..ఒక దశలో స్పీకర్ ప్రసాద్‌కుమార్.. హరీశ్‌రావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో రోజు సభ ప్రారంభమైన వెంటనే నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ సభ్యులు హాజరయ్యారు. సీనియర్ మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిన పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సభ్యులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. తిరిగి వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆవేశంగా మాట్లాడారు. రాష్ట్రంలోని యావత్ మహిళలపై జరిగిన దాడిగా దీన్ని పరిగణిస్తున్నామన్నారు. " కలియుగ దుశ్శాసనుడిలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరవ సభ.. కౌరవ సభగా మారింది. ఆనాడు కౌరవులకు పట్టిన గతే రేపు.. కాంగ్రెస్ పార్టీకి పడుతుంది" అని తీవ్రంగా విమర్శించారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకుని.. హరీశ్‌రావు వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. "మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం ఉంది. మీరు చెబితే నేను వినట్లేదా.. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం.. నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు" అని భావోద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల తనకు కూడా గౌరవం ఉందన్నారు. నాకున్న ఎనిమిది మంది అక్కా చెల్లెళ్లతో పాటు వారు కూడా తన సోదరీమణులేనని పేర్కొన్నారు. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనకు సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని స్పీకర్ స్పష్టంచేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మహిళా సభ్యులపై జరిగిన ఘటనపై రిపోర్ట్ ఇవ్వాలని స్పీకర్ పోలీసులను ఆదేశించారని వివరించారు. మహిళల పట్ల గౌరవం మాకూ ఉందన్నారు. తప్పు జరిగితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ సభ్యులు ఎందుకు ఖండించలేదని నిలదీశారు. స్పీకర్‌ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సభను ఎలా నడపాలనే అంశంపై బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఇలా చేయొద్దు.. అలా చేయొద్దు అని చెప్పడానికి వాళ్లెవరు..?అని ప్రశ్నించారు. అనుకుంటే.. భావిస్తే ఏంటి.. వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది కదా?అని హరీశ్‌రావును ఉద్దేశించి ప్రశ్నించారు... మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిపై నివేదిక ఇవ్వాలని స్పీకర్ ఆదేశించారు.. స్పీకర్‌పై జరిగినదాన్ని పక్కనపెట్టాలని చెప్పటంతోనే ఆ ఘటనను వీరు ఎంత లైట్‌గా తీసుకుంటున్నారో అర్థమవుతుందని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పాల్సిన అవసరమేంటని బీఆర్ఎస్ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ను దూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ గేట్ దగ్గర మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టింది ఎవరూ.. మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పింది ఎవరని ప్రశ్నించారు. స్పీకర్‌ను ఆయన తల్లిని దూషించి ఇప్పుడు లేదని దబాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులపై దాడులు చేయడం సబబేనా అనినిలదీశారు. అసెంబ్లీలో రూల్ తెచ్చిందే మీరు.. మీరే పాటించరా అని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లకారం భాషతో సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, తమ చీర లాగారు.. కొట్టారని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు చెబుతున్నారు.. నిజంగా మహిళా సభ్యులపై దాడి జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కూడా కేసులు పెడతామని చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్పీకర్‌ను అవమానిస్తే సహించబోమన్నారు. ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆ వ్యాఖ్యలపట్ల వారికి కనీస పశ్చాత్తాపమే లేదన్నారు. స్పీకర్ పదవిని అవమానించడం అంటే రాజ్యాంగ వ్యవస్థనే అవమానించడమన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు మాకు కూడా సోదరీమణులే.. వారిపై దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించమని చెప్పారు. ఒకవైపు మహిళలపై జరిగిన ఘటనపై విచారణ కోరుతూ.. మరోవైపు స్పీకర్‌పై వ్యాఖ్యలను సమర్థించడం ఏ న్యాయం?అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాల ప్రజలు కూడా ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్ స్థానంలో ఉండడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేక పోతోందా?అని ప్రశ్నించారు. చట్టసభల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే ఇలా వ్యవహరించడం బాధాకరమన్నారు. దళిత సంఘాలు, ప్రజాసంఘాలు స్పీకర్‌పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు న్నాయని గుర్తు చేశారు. ఇదే అంశంపై ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యే అనురిద్‌రెడ్డి మాట్లాడారు.బీజేపీ సభ్యులు 22ఏపై చర్చించాలని పట్టుబట్టారు. ప్రజా సమస్యలు చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ప్లకార్డు లు ప్రదర్శిస్తూ పోడియం ముందు బైటాయించారు. మంత్రి జోక్యం చేసుకుని ఆ అంశంపై ప్రత్యేక చర్చ ఉందని చెప్పారు. వారు, వీరు కలిసి లోపాయికారి ఒప్పందంతో స్పీకర్‌పై జరిగిన దాడిని పక్కదారి పట్టిస్తున్నారనిబీజేపీసభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌లకు సస్పెన్షన్

**హైదరాబాద్,సెప్టెంబర్ 08** : తెలంగాణ రాజకీయాల్లో అసెంబ్లీ ఆవరణలో చోటు చేసుకున్న వివాదం మరో కీలక మలుపు తిరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై శాసనమండలి సస్పెన్షన్ వేటు వేసింది. ప్రస్తుత వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు ఇద్దరినీ మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు శాసనమండలిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తర్వాత శాసనమండలి ఛైర్మన్ మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. తీర్మానానికి ఆమోదం లభించిన తర్వాత తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిని ప్రస్తుత సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మండలి సమావేశాన్ని వాయిదా వేశారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీలు చేసిన వ్యాఖ్యల వ్యవహారాన్ని శాసనసభ కూడా తీవ్రంగా పరిగణించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ తీర్మానం చేసింది. తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఈ తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టారు. స్పీకర్ పదవికి గౌరవం తగ్గించేలా వ్యాఖ్యలు చేయడాన్ని శాసనసభ ఖండించింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహిళల ఎదుట అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలను కూడా సభ ఖండించింది.

బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తనకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత వహించాలని, స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తీర్మానంలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని శాసనమండలి ఛైర్మన్‌కు పంపించారు. దీనిపై మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు మరో తీర్మానం ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటింగ్ అనంతరం ఇద్దరు ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ నిర్ణయం వెలువడింది. అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఘటనకు సంబంధించి తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మంగళవారం ఉదయం వారిని అదుపులోకి తీసుకుని విచారించిన తర్వాత కోర్టులో హాజరుపరిచారు. అయితే నాంపల్లి కోర్టు పోలీసుల రిమాండ్ అభ్యర్థనను తిరస్కరించింది. వ్యక్తిగత పూచీకత్తుతో విడుదల చేయాలని ఆదేశిస్తూ.. ఒక్కొక్కరు రూ.10 వేల పూచీకత్తుతో పాటు రెండు ష్యూరిటీలు సమర్పించాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు ష్యూరిటీలు సమర్పించిన తర్వాత ఇద్దరు ఎమ్మెల్సీలు విడుదలయ్యారు.

కోర్టు నుంచి విడుదలైన తర్వాత ఇద్దరు ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలు శాసనమండలికి హాజరయ్యారు. వారు సభలోకి రావడంపై అధికారపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాతా మధు, నవీన్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. ఈ పరిణామాల మధ్యే సస్పెన్షన్ తీర్మానం మండలి ముందుకు వచ్చింది. తమ పార్టీ ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలను నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో ఆందోళన చేపట్టారు. సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. ప్రభుత్వం తమ పార్టీ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# కేసీఆర్ హత్యకు కుట్రలు : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులను సైతం పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గజ్వేల్, ప్రజ్ఞాపూర్, శ్రీగిరిపల్లి, గణేష్‌పల్లి, అల్లిరాజ్ పేట్, సింగరాయపల్లి చౌరస్తా, గౌరారం, పాములపర్తిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు ఇరు పార్టీల శ్రేణులను చెదరగొట్టారు. **కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేల అడ్డగింత** ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లికి బయల్దేరడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తున్న వారిని హకీంపేట, బొల్లారం వద్ద పోలీసులు అరెస్టు చేశారు. కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్రి రాజశేఖర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, పద్మారావుగౌడ్, కాలేరు వెంకటేశ్, గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులను బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాణిక్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి తదితరులను జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు విషయం తెలియడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీసు స్టేషన్లకు తరలివచ్చారు.హకీంపేట వద్ద బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి పర్యవేక్షణలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అరెస్టు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు.

**ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి : కేటీఆర్**

ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడులు, అరెస్టులకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించిన తీరును ఖండించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు రూ.2,500, ఆడపిల్లలకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. హామీల అమలుపై అసెంబ్లీలో ప్రశ్నించాలని కేసీఆర్ తమకు సూచించారని తెలిపారు. సోమవారం అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని, మంగళవారం కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవెల్లి వెళ్తుంటే అడ్డుకున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారన్నారు.

**పాలక పక్షానికి.. ప్రతిపక్షానికి వేర్వేరు నిబంధనలా? : హరీశ్‌రావు**

పాలక పక్షానికి, ప్రతిపక్షానికి వేర్వేరు నిబంధనలు ఉన్నాయా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ నాయకులను ఎర్రవెల్లి వెళ్లకుండా అడ్డుకుంటూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను మాత్రం అనుమతిస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసే హక్కు తమకు ఉందని, ఎర్రవెల్లి వెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో పోలీసులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులతో ఆయా పోలీస్‌స్టేషన్ల వద్ద పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరి నాయకులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

## స్పీకర్‌ను పరామర్శించిన సిఎం రేవంత్..

**హైదరాబాద్: సెప్టెంబర్ 08** :అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆయన ఛాంబర్‌లో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు కలిసి పరామర్శించారు. సోమవారం అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణామాల నేపథ్యంలో స్పీకర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలు కలిశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు స్పీకర్‌ను వ్యక్తిగతంగా దూషించటంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ సోమవారం కంట తడి పెట్టుకున్న దృశ్యాలు చూసి ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. మంగళవారం అసెంబ్లీకి రాగానే స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టిలు స్పీకర్‌ను పరామర్శించి, ఓదార్చారు. సోమవారం జరిగిన సంఘటనలపై వారిద్దరూ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధ్యులపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని స్పీకర్‌కు వారు హామీనిచ్చారు.

## శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా...

**హైదరాబాద్,సెప్టెంబర్ 08** :తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల శాఖలన్నింటినీ సమూలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధి మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ఈ సలహా ఇచ్చానని... దానిపై తుది నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్ఠానం చేతిలోనే ఉందన్నారు. ఇక తనను మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై స్పందిస్తూ... ఆ విషయాలన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేశానని తెలిపారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే బాధ్యత కలిగిన పీసీసీ అధ్యక్షుడిగా నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026

**హైదరాబాద్,సెప్టెంబర్ 08** : తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2026'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, సెట్విన్ మాజీ చైర్మన్ గిరిధర్ రెడ్డిలతో కలిసి సచివాలయంలో ఈ ఛాలెంజ్ అధికారిక పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... షార్ట్ ఫిలింలు, బతుకమ్మ పాటలు, సృజనాత్మక వీడియోల ద్వారా తమ ప్రతిభను చాటుకోవాలనుకునే యువ ఫిలిం మేకర్లకు ఈ ఛాలెంజ్ ఒక అద్భుత వేదికగా ఉపయోగపడుతుందన్నారు. బతుకమ్మ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, సంప్రదాయాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రతిబింబించేలా షార్ట్ ఫిలింలను రూపొందించవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో యువ దర్శకులు, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు.

## గణేశ్ మండపాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి: సజ్జనార్



**హైదరాబాద్,సెప్టెంబర్ 08** : గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ స్పష్టం చేశారు. గణేశ్ మండపాల వివరాలను ఉత్సవ నిర్వాహకులు ముందస్తుగానే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్వాహకులు పోలీస్‌పోర్టల్. టిఎస్‌పోలీస్.జిఓవి.ఇన్/ ఇన్‌డెక్స్. హెచ్‌టిఎం పోర్టల్‌ను సందర్శించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అధికారిక పోర్టల్ ద్వారా సమాచారం అందించి హైదరాబాద్ సిటీ పోలీస్ కు సహకరించాలని కోరారు. మండపాల ఏర్పాటు, నిమజ్జన వివరాలు ముందుగానే తెలిస్తే ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, తగిన భద్రతాను పోలీసులు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

## తెలంగాణలో 17 మంది డిఎస్‌పిల బదిలీ



**హైదరాబాద్,సెప్టెంబర్ 08** : రాష్ట్ర పోలీసు శాఖలో 17 మంది డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ (డిఎస్‌పి)లకు బదిలీలు, పోస్టింగులు కల్పిస్తూ డిజిపి సి.వి ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సిఫారసుల మేరకు ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బదిలీ అయిన అధికారులను సంబంధిత యూనిట్ అధికారులు వెంటనే రిలీవ్ చేసి, కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో విధుల్లో చేరేలా ఆదేశాలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న డిఎస్‌పి కె. బాలకృష్ణారెడ్డిని మల్కాజిగిరి సైబర్ క్రైమ్స్ ఏసిపిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.జీ. శివశంకర్‌ను డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.ఎస్‌కె. అబ్దుల్ రహ్మాన్‌ను జయశంకర్ భూపాలపల్లి డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా నియమించారు. ఏ. రవి కుమార్‌ను జగిత్యాల డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. బి. నందిరామ్ నాయక్‌ను డిజిపి కార్యాలయంలోని డిజి కంట్రోల్ రూమ్ డిఎస్‌పిగా, బి. సోమ్నారాయణ్ సింగ్‌కు టిజిపిఏ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. జె. వెంకటేశ్వర్‌రావును మెదక్ డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా, బి. కిషన్ కుమార్‌కు హైదరాబాద్ సిటీ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎల్. రమేశ్ కుమార్‌ను హైదరాబాద్ సిటీ సిటిసి ఏసిపిగా నియమించారు. ఎన్. శ్రీనివాస్‌రెడ్డికిసంగారెడ్డి డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు.కదరు వెంకట్‌రెడ్డిని టిజిపిఏ డిఎస్‌పిగా నియమించారు. కొమట్ల సుబ్బరామిరెడ్డికి హైదరాబాద్ సిటీ సిసిఎస్ అండ్ డిడి ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎస్. సుదర్శన్‌ని హైదరాబాద్ సిటీ సిసిఎస్ అండ్ డిడి ఏసిపిగా నియమించారు. ఎన్. శంకర్‌కుహైదరాబాద్ సిటీ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. పీ. విజయ్ కుమార్‌ను వెస్ట్ జోన్ రోడ్ సేఫ్టీ డిఎస్‌పిగా నియమించారు. కె. భాస్కర్‌కు టిజిపిఏ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎం. వెంకట నర్సయ్యను సిఐడి డిఎస్‌పిగా నియమించారు. కొత్తగా పోస్టింగ్ పొందిన అధికారులు తమ రిలీవ్ అనంతరం వెంటనే విధుల్లో చేరి, సంబంధిత ఉన్నతాధికారులకు ఛార్జ్ రిపోర్టులు సమర్పించాలని డిజిపి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# 1000 డప్పులతో కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడి - అసెంబ్లీ నుంచి ఎర్రవల్లికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**సిద్దిపేట జిల్లా :** మర్కూక్ మండలం ఎర్రవల్లిలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌ను వెయ్యి డప్పులతో ముట్టడిస్తామని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అక్కడ ఉద్రిక్తతల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా ఎమ్మెల్యేలు వెళ్లారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల మోతకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ప్రభుత్వమే పోలీసుల సహాయంతో కాంగ్రెస్ నేతలను ప్రోత్సహిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీలో స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల రగడ : కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం నల్ల చొక్కాలు ధరించి ఆందోళన చేపట్టారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల పట్ల శాసనసభ, మండలిలో ఉద్రిక్త వాతావరణంలో చర్చలు జరిగాయి. బీఆర్ఎస్‌ను దళితుల వ్యతిరేక పార్టీ అని మంత్రులు, శాసనసభ సభ్యులు సంభోదించారు. గతంలో కేసీఆర్? సీఎంగా ఉన్నప్పుడు దళితుల పట్ల అహంకారపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ డిప్యీటీ సీఎంగా ఉన్న తాటికొండ రాజయ్యను కారణం చెప్పకుండా మంత్రి వర్గం నుంచి తొలగించారని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీలో తాతా మధుపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించాయి. ముందస్తుగా పోలీసుల అదుపులోకి : మరోవైపు రైతుల సమస్యలపై నిరసనగా మర్కూక్ మండల కేంద్రంలో బీఆర్?ఎస్? నేతలు రైతు దీక్షకు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారులపై ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. బీఆర్?ఎస్?, కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొంతమంది బీఆర్?ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్దకు చేరుకున్నారు. మరోవైపు ముట్టడి పిలుపు నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణుల కదలికలపైనా పోలీసులు కీలకమైన నిఘా పెట్టారు. రెండు పార్టీల కార్యక్రమాలు : ఎర్రవల్లి ఫాంహౌస్ వైపు వెళ్లే మార్గాలను పోలీసులు పర్యవేక్షిస్తుండటంతో మర్కూక్ మండలంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మొత్తంగా ఒకవైపు కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి కాంగ్రెస్ పిలుపు, మరోవైపు బీఆర్?ఎస్ రైతు దీక్షకు ఏర్పాట్లతో? పోలీసుల ముందస్తు అరెస్టులు చేస్తున్నారు.

## ప్రజా ప్రదేశాల్లో ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 08:**



ప్రజా ప్రదేశాల్లో ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళ కానిస్టేబుల్ ముందు బీఆర్ఎస్ నేతలు షర్ట్స్ తీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇతర సంఘాల ప్రతినిధులతో కలిసి మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశామని అన్నారు. సోమవారం అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై మహిళా కమిషన్‌కు అర్జీ ఇచ్చామని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. మహిళా పోలీసుల ఎదుట ఎమ్మెల్యేలు షర్టులు విప్పడం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అన్ని ఆధారాలతో మహిళా కమిషన్‌కు వివరాలు సమర్పించామని చెప్పారు. ఎమ్మెల్యేల చర్య మహిళా గౌరవానికి భంగం కలిగించేలా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బాధ్యులైన ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పద్మావతి విజ్ఞప్తి చేశారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల ప్రవర్తనకు సంబంధించి తప్పుడు ప్రచారం జరుగుతోందని తెలిపారు. మహిళా నేతలను రక్షించేందుకే పోలీసులు ప్రయత్నించారని గుర్తు చేశారు. మహిళల గౌరవం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మహిళా కమిషన్‌కు విజ్ఞప్తి చేశామని అన్నారు. తల దించుకుని మహిళ కానిస్టేబుల్ ఉన్నారు.. ఎంత దారుణమని ఎమ్మెల్యే పద్మావతి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్



**హైదరాబాద్ :** శాసనసభ సమావేశాల వేళ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల అరెస్టులు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. తాతా మధు తదితర నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు... బీఆర్ఎస్ మన్నె క్రిశాంక్ ను కూడా అరెస్ట్ చేశారు. క్రిశాంక్ నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు కార్ఖానా పోలీస్ స్టేషన్ కు తరలించారు. క్రిశాంక్ కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతున్నందునే బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని

# 'అన్నది నా తల్లిని - నీ తల్లిని కాదు' : హరీశ్‌రావుపై స్పీకర్ ప్రసాద్ కుమార్ ఫైర్

**హైదరాబాద్ :** మాజీ మంత్రి హరీశ్‌రావుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లిపై చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అన్నది తన తల్లినని, హరీశ్?రావు తల్లిని కాదని వ్యాఖ్యానించారు. ఆవేశం తనకు ఉండాలని, బీఆర్ఎస్ నేతల కు కాదని హితవు పలికారు. బీఆర్?ఎస్ ఎమ్మె ల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డిలపై జరిగిన దాడికి సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు మాజీ మంత్రి హరీశ్ రావు ఆవేశంతో మాట్లా డారు. తమ ఎమ్మెల్యేలు సబిత, సునీతలపై జరిగిన దాడికి ఇంకా చర్యలు తీసుకోలేదని అ న్నారు. ముగ్గురు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే లపై కేసు పెట్టారని పేర్కొన్నారు. గౌరవ సభ కౌరవసభగా మారిందని మండిపడ్డారు. భావోద్వేగానికి గురైన స్పీకర్ : దీంతో స్పంది ంచిన స్పీకర్ ప్రసాద్ కుమార్ మహిళా సభ్యుల ంటే సభతో పాటు తనకు కూడా గౌరవం అన్నారు. మీరు చెబితే నేను



వినట్లేదా తాను మాట్లాడుతుంటే మీకు ఎందుకంత ఆవేశమని హరీశ్‌రావును స్పీకర్ ప్రశ్నించారు. "మీకు కాదు ఆవేశం నాకు ఉండాలి. మీ తల్లిని అనలేదు, నా తల్లిని అన్నారు" అని భావో ద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మిపట్ల తనకు గౌరవం ఉందని స్పీకర్ అన్నారు. వారికి జరిగిన అసౌకర్యానికి నివేదిక కావాలని ఆదేశించినట్లు తెలిపారు. రిపోర్టు రాగానే దానికి సంబంధించిన చర్యలు తీసుకుంటామని హరీశ్ రావుకు సమాధానం ఇచ్చారు. మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం. మీరు చెబితే నేను వినట్లేదా. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు, నా తల్లిని అన్నారు. నా మాటలు వినట్లేదు. మీకెలా ఆవేశం ఉంటుంది సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల నాకు గౌరవం ఉంది. నాకున్న 8 మంది అక్కాచెల్లెళ్లలో వారు కూడా నా సోదరీమణులే. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనపై నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం. - హరీశ్‌రావును ఉద్దేశించి స్పీకర్ వ్యాఖ్యలుస్పీకర్?ను బెదిరించే ధోరణి : స్పీకర్‌ను బెదిరించే విధంగా బీఆర్ఎస్ సభ్యుల తీరు ఉందని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తిపై ఇలా మాట్లాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను పక్కన పెట్టాలంటున్న బీఆర్ఎస్ నేతలు, స్పీకర్ పట్ల

# అసెంబ్లీ వద్ద ఆందోళన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై వరుస కేసులు

**హైదరాబాద్ :** పోలీసులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. శాసనసభ సమావేశం సందర్భంగా అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా 14 మంది బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. పోలీసులపై దాడి, విధులకు ఆటంకం, బెదిరింపులు, అభ్యంతరకర వ్యాఖ్యలపై బీఎన్ఎస్ 121(1), 132, 74, 79, 351, 352, 353, 3(5) సెక్షన్ల కింద కేసు రిజిస్టర్ అయ్యింది. మహిళా పోలీసుల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

మాజీ మంత్రి కేటీఆర్ పోలీసు సిబ్బంది కాలర్ పట్టుకుని లాగడం, తోసివేయడం, దాడి చేశారని ఫిర్యాదు చేశారు. కేసులు నమోదైన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, శంభీపూర్ రాజు, సంజయ్, విజయుడు, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మిలు ఉన్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదైంది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కులపరంగా అవమానకర వ్యాఖ్యలు చేసిన కారణంగా తాతా మధును పోలీసులు అరెస్టు చేశారు.

బీజేపీకి చెందిన 291 మందిపై కేసు : సోమవారం అసెంబ్లీ ముట్టడికి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



సహా ఐదుగురు బీజేపీ నేతలపైనా కేసులు నమోదు చేశారు. బీజేపీకి చెందిన 291 మంది కార్యకర్తలు, ఆప్‌నకు చెందిన నలుగురిపై కేసులు నమోదయ్యాయి. మరోవైపు అసెంబ్లీ విధుల్లో ఉన్న పోలీసుల వాహనంపై దాడికి పాల్పడిన పలువురు బీజేపీ నాయకులపై సైఫాబాద్ పీఎస్?లో కేసు నమోదైంది. హోంగార్డు పథలవాత్ వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న హాకా భవన్ వద్ద విధి నిర్వహణలో ఉన్న సమయంలో అక్కడికి చేరుకున్న కొంతమంది బీజేపీ నాయకులు పోలీస్ ఇన్నోవా కారుపైకి ఎక్కి దాడికి పాల్పడ్డారని హోంగార్డు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, సీసీటీవీ కెమెరాల ఆధారంగా పోలీస్ వాహనాన్ని ధ్వంసం చేసిన వారిని సైఫాబాద్? పోలీసులు గుర్తిస్తున్నారు. అసెంబ్లీ ముందు జరిగిన గొడవపై పోలీసులు 5 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు నవీన్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదుఆప్ కార్యకర్త హేమచంద్రపై పెట్రోల్ పోసుకొని హంగామా చేసినందుకు కేసు నమోదు చేశారు. బీజేపీ కార్యకర్త గణేశ్?పైన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినందుకు కేసు పెట్టారు. పోలీస్ అధికారులపై దాడులు చేసి ధూషించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ముందస్తు చర్యలో భాగంగా పలువురిని అరెస్టు చేసినందుకు కేసు నమోదైంది. ఎక్స్?లో కేటీఆర్ అరెస్టులస్త్ర, అక్రమ నిర్బంధాలా? అని ప్రశ్నించారు. హామీలు అమలవుతాయంటే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలం స్వచ్ఛందంగా అరెస్ట్ అవుతామని ఎద్దేవా చేశారు. సబిత, సునీతకు జరిగిన అవమానాలపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌ను గమనిస్తున్నారని అన్నారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీకి ఏది సరైనదో అసెంబ్లీలో మాకు అది తప్పనిపిస్తోందని, రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు కలిగిన వ్యక్తి అని కేటీఆర్ విమర్శించారు.

## రాజీనామా చేసి బరిలో దిగుదాం, నీకు డిపాజిట్ వస్తే ముక్కు నేలకు రాస్తా

**హైదరాబాద్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. కొడంగల్ స్థానానికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని, హుజూరాబాద్‌లో తాను కూడా రాజీనామా చేస్తానని, ఇద్దరం ఉప ఎన్నికల బరిలో దిగుతామని అన్నారు. ఆ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి డిపాజిట్ తెచ్చుకుంటే సభ సాక్షిగా ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన.. శాసనసభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగించిన భాష, పదజాలం అసహ్యకరంగా ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ సమాజమంతా ఈ అభ్యంతరకర వైఖరిని గమనిస్తోందని చెప్పారు. సభలో ప్రతిపక్ష సభ్యులను గౌరవించకుండా సీఎం ఇష్టానుసారంగా మాట్లాడారని కౌశిక్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలోనే 'కత్తులతో నరుకుతాం' అని బహిరంగంగా బెదిరింపులకు దిగారని కౌశిక్ రెడ్డి అన్నారు. ఇవన్నీ పక్కనబెట్టి తమపై ఎథిక్స్ కమిటీ పేరుతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై కడియం శ్రీహరి చేస్తున్న విమర్శలకు కౌశిక్ రెడ్డి ఘాటుగా సమాధానమిచ్చారు. కోట్లాది రూపాయల నిధుల వినియోగంతోపాటు బీఆర్ఎస్ పార్టీ బీ-ఫారమ్‌పై గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన వ్యక్తి కడియం శ్రీహరి అని మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా పదవులు అనుభవించినప్పుడు ఆయనకు లేని నైతిక విలువలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయా..? అని నిలదీశారు. స్వార్థ రాజకీయం కోసం తల్లిలాంటి పార్టీని వీడిన నేతలు తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని చెప్పారు.

## అసెంబ్లీ ఆవరణలో కుప్పకూలిన అధికారి.. సీపీఆర్ చేసిన మంత్రి శ్రీహరి

**హైదరాబాద్,**



అసెంబ్లీ ఆవరణలో కుప్పకూలిన పీఎస్ రాజు
వెంటనే స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి
రాజుకు సీపీఆర్ చేసిన మంత్రి
వైద్య సిబ్బందిని వెంటనే పిలిపించిన వైనం
ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి

తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో మంత్రి వాకిటి శ్రీహరి మానవత్వం చాటుకున్నారు. నవీన్ మిట్టల్ పీఎస్ రాజు అకస్మాత్తుగా అక్కడే కుప్పకూలడంతో మంత్రి వెంటనే స్పందించారు. ఆయనకు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. అనంతరం వైద్య సిబ్బందిని పిలిపించిన మంత్రి.. రాజుకు వెంటనే వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. అంబులెన్స్ రప్పించి బాధితుడిని ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ లాభం లేకపోయింది. మార్గమధ్యంలో అంబులెన్సులోనే పీవీ రాజు తుది శ్వాస విడిచారు. అసెంబ్లీ ఆవరణలో రాజు కుప్పకూలిన వెంటనే మంత్రి శ్రీహరి స్పందించిన తీరుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అత్యవసర పరిస్థితిలో వెంటనే స్పందించి సీపీఆర్ చేయడాన్ని అభినందిస్తున్నారు.

# కేసీఆర్ చావును కోరుకుంటున్న సీఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 08:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చావును కోరుకుంటున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్.. మీడియా ముఖంగా అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ ఇంటిపైన దాడి చేయిస్తామన్నారని తెలిపారు. ఎందుకు ఇంత స్థాయికి దిగజారుతున్నారో? చెప్పాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి వద్ద వెయ్యి డప్పులతో దాడి చేస్తామని శంకర్ అన్నారని తెలిపారు. అది శంకర్ అన్న మాట కాదని.. సీఎం రేవంత్ రెడ్డి అన్నా మాటని వ్యాఖ్యానించారు. వెంటనే



శంకర్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు. శాసనసభలో ఈ ముఖ్యమంత్రి ఏం మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్‌పై వేముల ప్రశాంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ బేషరతుగా సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. అసెంబ్లీకి రాకుండా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంపై దాడి చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మగోడువైతే కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోవాలని వేముల ప్రశాంత్ రెడ్డికి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వేముల వీరేశంపై డీజీపీ చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసీఆర్ చావు గురించి మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగాలి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆకాంక్షించారు. అందుకు సహకరించడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన స్పష్టం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవినీతిని గత సమావేశాల్లో బయటపెట్టామని గుర్తు చేశారు. శిఖండిలా కడియం శ్రీహరిని ముందు పెట్టి రాజకీయాలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై నిప్పులుచెరిగారు. మమ్మల్ని సభ లోపలికి రానివ్వకుండా తమపైనే కేసులు పెట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవేదన వ్యక్తం చేశారు. స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి ఏమీ అనలేదని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చైర్‌ను అవమానించారని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. సాటి మహిళలను అవమానించే విధంగా మంత్రి సీతక్క మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాకినాడ వైసీపీలో ప్రకంపనలు.. పార్టీని వీడిన కీలక నేత



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి (వైసీపీ) వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. తాజాగా కాకినాడ జిల్లాలో పార్టీకి మరో గట్టి షాక్ తగిలింది. సీనియర్ నాయకుడు, జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి నెక్కంటి సాయి ప్రసాద్ వైసీపీకి రాజీనామా చేశారు. పెద్దాపురం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన సాయి ప్రసాద్, తన రాజీనామా లేఖను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి పంపించారు. వ్యక్తిగత కారణాలతోనే తాను పార్టీని వీడుతున్నట్లు ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి కారణంగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సాయి ప్రసాద్ బాటలోనే జిల్లాలోని పలు పట్టణాలకు చెందిన మరికొందరు వైసీపీ కౌన్సిలర్లు కూడా పయనించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వారంతా త్వరలోనే పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరవచ్చని ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, నేతలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.

# నన్నేమైనా అంటే నిజాలు బయటకు వస్తాయి



**అమరావతి:** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. దసరా పండుగ ముగిసిన మరుసటి రోజే తన కొత్త పార్టీని ప్రకటిస్తానని వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయంగా తన పార్టీ నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు రెండూ కుటుంబ పార్టీలేనని విజయసాయిరెడ్డి విమర్శించారు. ఒకరు అధికారం కోల్పోతే మరొకరు అధికారంలో ఉండాలని చూస్తున్నారని, ఈ నేపథ్యంలోనే రాష్ట్రానికి మూడో ప్రత్యామ్నాయం అవసరమని తాను భావిస్తున్నానని అన్నారు. తన వెనుక ఎంతమంది ఉన్నారనేది రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిలోపు అందరికీ తెలుస్తుందని చెప్పారు. తాను అమరావతికి వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ఆయన పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీలోని కోటరీ మళ్లీ తనను నమ్మకద్రోహి అంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే, తన దగ్గర ఉన్న అనేక నిజాలను బయటపెట్టాల్సి వస్తుందని అన్నారు. తన పార్టీ కేఏ పాల్ పార్టీలా ఉంటుందని మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై సాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. అసలు బొత్స ఎన్ని పార్టీలు మారారో, వైఎస్ మరణం తర్వాత ఎలా మాట్లాడారో గుర్తుచేసుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకుని పార్టీ పెడుతున్నారని మంత్రి సత్యకుమార్ చేసిన ఆరోపణలపై బదులిస్తూ.. "నేను ప్రజాధనం దోచుకుంటే నాపై కేసులు పెట్టి అరెస్టు చేయమనండి" అని సవాల్ విసిరారు. తనకు బీజేపీతో మంచి సంబంధాలు ఉన్నాయని, ఆ విషయం బహుశా మంత్రికి తెలియదేమోనని ముఖ్యమంత్రి అభ్యర్థిగా తాను ఉండబోనని, సమర్థులైన వ్యక్తినే ఆ స్థానంలో నిలబెడతామని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆసక్తితో 'రెడ్డి' సామాజిక వర్గం ఆవిర్భావం, రెడ్డి రాజుల పాలనపై 350 పేజీల పుస్తకం రాసినట్లు ఆయన వెల్లడించారు.

# కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో పోలీసుల తనిఖీలు



**కాకినాడ:** కాకినాడలోని శ్యామ్ ఇనిస్టిట్యూట్?లో వన్‌టౌన్ పోలీసుల తనిఖీలు నిర్వహించారు. మెగా పోలీస్ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగ యువత సోమవారం ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అందులో శ్యామ్ ఇనిస్టిట్యూట్‌కి చెందిన వారు విద్యార్థులను ఆందోళనకు ప్రేరేపించారన్న ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఇనిస్టిట్యూట్ నిర్వాహకులతో పోలీసులు మాట్లాడారు. ధర్నాలో ఎవరెవరు పాల్గొన్నారని వివరాలను సేకరించారు. ఆందోళనలో పాల్గొన్న వారు స్వచ్ఛందంగా వచ్చారా లేదంటే ఎవరైనా సర్కార్‌కి వ్యతిరేకంగా ధర్నా చేయమన్నారా? అనే కోణంలో పోలీసులు ఆరా తీశారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద సోమవారం నాడు నిరుద్యోగ యువత నిర్వహించిన ధర్నాతో తనకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంబంధం లేదని శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఛైర్మన్ శ్యామ్ స్పష్టం చేశారు. పోలీసుల సోదాలపై ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. మెగా పోలీస్ నోటిఫికేషన్‌లో పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తూ తన ఇనిస్టిట్యూట్ పూర్వ విద్యార్థులు ధర్నా నిర్వహించారని తెలిపారు. ఈ ఘటనలో తన పాత్ర లేకపోయినా తనతో పాటు మరో 20 మంది విద్యార్థులపై పోలీసులు కేసులు నమోదు చేశారని వాపోయారు. లాంటి ముందస్తు సమాచారం లేకుండా ఉదయం 10 మంది పోలీసులు హాస్టల్‌కు వచ్చి తనిఖీలు నిర్వహించి, విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేశారని శ్యామ్ పేర్కొన్నారు. తాను విద్యార్థులను ఎక్కడా రెచ్చగొట్టలేదని, ఆందోళనలో పాల్గొనాలని కూడా చెప్పలేదని స్పష్టం చేశారు. కొంతమంది కావాలనే కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. గత 26 ఏళ్లుగా శ్యామ్ ఇనిస్టిట్యూట్‌ను నిర్వహిస్తున్నానని ఇప్పటివరకు ఎవరితోనూ విభేదాలు లేవన్నారు. తనపై నమోదైన కేసుల విషయంలో చట్టపరంగా పోరాడతానని, న్యాయపరంగానే ముందుకు వెళ్తానని వివరించారు. పోలీసులు నిజాయితీగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని శ్యామ్ కోరారు. "మెగా పోలీస్ నోటిఫికేషన్‌లో పోస్టుల సంఖ్య పెంచాలని విద్యార్థులు ధర్నా చేశారు. వన్‌టౌన్ పోలీసులు నాపై, మరో 20 మంది విద్యార్థులపై కేసులు పెట్టారు. పది మంది పోలీసులు వసతి గృహంలో తనిఖీలు చేసి విద్యార్థులను భయాందోళనకు గురి చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా దాడులు నిర్వహించారు. పోలీసులు నిజాయతీగా విచారణ చేయాలని కోరుతున్నా." – శ్యామ్, శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఛైర్మన్: కానిస్టేబుల్ అభ్యర్థులు ప్రలోభాలతో ఆందోళనలకు దిగొద్దని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఏ ప్రభుత్వంలో పోలీసు ఉద్యోగాలు వచ్చాయో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్‌లో 11,000ల పోస్టుల భర్తీకి సర్కార్ సిద్ధమని చెప్పారు. అభ్యర్థులు ఆందోళనలకు దిగి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒక్క కానిస్టేబుల్ పోస్టు జగన్ ఇవ్వకుండా నోటిఫికేషన్ ఇచ్చి గాలికి వదిలేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక 6000ల పోస్టుల సమస్యలు క్లియర్ చేసిందని, కానిస్టేబుళ్లకు స్టైఫండ్ రూ.12,000లు పెంచిన ఘనత కూడా తమదేనని అనిత గుర్తుచేశారు.

# కిలో ఉల్లిపాయలు రూ.32కే వచ్చే వారం నుంచే: మంత్రి నాదెండ్ల




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏపీలో కిలో ఉల్లిపాయలు రూ.32కే సర్కార్ అందించనున్నట్లు తెలిపారు. వచ్చే వారం నుంచి 115 రైతు బజార్లలో ఉల్లిపాయలను విక్రయించనున్నట్లు చెప్పారు. మొబైల్ కౌంటర్ల ద్వారా కూడా ఉల్లిపాయలు సరఫరా చేస్తామన్నారు. రేషన్‌తో కిలో కందిపప్పును సబ్సిడీపై ప్రభుత్వం అందించనుందని తెలిపారు. మార్కెట్ ధర కంటే 25-30శాతం తక్కువకు కందిపప్పు విక్రయిస్తామన్నారు. 1.20 లక్షల మెట్రిక్ టన్నుల కంది సేకరణకు కేంద్రం సహకారం అందించనున్నట్లు వెల్లడించారు. నాలుగు నుంచి ఐదు నెలల పాటు కందిపప్పును పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పామాయిల్ ధరల నియంత్రణకూ కేంద్రంతో చర్చలు జరుపుతామని చెప్పారు. పీడీఎస్ బియ్యంలో 25శాతం నూకల స్థానంలో 10శాతం నూకలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏపీ పైలట్‌ను కేంద్రం దేశవ్యాప్తంగా అమలు చేయనుందన్నారు. అక్టోబర్ 1 నాటికి వెయ్యి 'మీ మార్ట్' దుకాణాలు ప్రారంభిస్తామని.. ఇప్పటికే 870 'మీ మార్ట్' దుకాణాలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 64 రకాల నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు మీ మార్ట్ దుకాణాల ద్వారా అమ్మకాలు చేయనున్నట్లు తెలిపారు. 100, 250, 500 గ్రాముల చిన్న ప్యాకెట్లలో సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులకు 24 గంటల్లోనే ధాన్యం చెల్లింపులు కొనసాగుతాయని నాదెండ్ల వెల్లడించారు.

# మెగా డీఎస్సీపై వైఎస్ జగన్, వైసీపీది దిగజారుడు రాజకీయం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి వచ్చిన పేరు, ప్రతిష్ఠలను తట్టుకోలేక వైసీపీ స్వార్థ రాజకీయాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు. డీఎస్సీ అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. 16,400 మంది డీఎస్సీ యువత భవిష్యత్తుతో వైసీపీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని బొండా ఉమా ఆరోపించారు. పచ్చ కామెర్లు ఉన్న వారికి ఊరంతా పచ్చగా కనిపించినట్లు జగన్ వైఖరి ఉందంటూ ఎమ్మెల్యే బొండా ఉమా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఏపీ హైకోర్టు సైతం వ్యాఖ్యానించిందని చెప్పుకొచ్చారు. నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను అవినీతికి తెరలేపుతూ ఇష్టారీతిన అమ్ముకున్నారని గత ప్రభుత్వంపై ఆయన ఆరోపణలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చిన జగన్.. ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్కసారైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా? అని సూటిగా ప్రశ్నించారు. అలాగే, గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించారా? అని నిలదీశారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు కాపలాగా పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని బొండా ఉమా విమర్శించారు. ఇప్పుడు నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకెళ్తుంటే.. వైసీపీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తోందని నిప్పులు చెరిగారు. ఏపీ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో వైసీపీకి వారు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే ఉమా హెచ్చరించారు.

# స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 జాతీయ స్థాయిలో సత్తా చాటిన గుంటూరు




**అమరావతి:** పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించింది. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ విడుదల చేసిన 'స్వచ్ఛ వాయు సర్వేక్షణ్-2026' ఫలితాల్లో గుంటూరు నగరం జాతీయ స్థాయిలో సత్తా చాటింది. 3 నుంచి 10 లక్షల లోపు జనాభా ఉన్న నగరాల కేటగిరీలో గుంటూరు జాతీయ స్థాయిలో రెండో ర్యాంకును కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. ఈ కేటగిరీలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఫిరోజాబాద్ నగరంతో కలిసి గుంటూరు రెండో ర్యాంకును పంచుకుంది. ఈ ఘనతకు గానూ కేంద్రం ప్రకటించిన రూ.50 లక్షల నగదు బహుమతిలో గుంటూరు నగరపాలక సంస్థ రూ.25 లక్షల ప్రైజ్ మనీని చేజిక్కించుకుంది. దిల్లీ పర్యావరణ భవన్‌లో సోమవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ ఛైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, ఎయిర్‌క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ఛైర్‌పర్సన్ రాజేష్‌వర్మ, కేంద్ర పర్యావరణ శాఖ కార్యదర్శి తన్మయ్‌కుమార్, సీపీసీబీ ఛైర్మన్ అమన్‌దీప్‌గర్గ్‌ల చేతుల మీదుగా గుంటూరు నగరపాలక సంస్థ ప్రతినిధులు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును స్వీకరించారు. ఏపీలోని ఇతర నగరాల ర్యాంకులు ఇలా: దేశవ్యాప్తంగా "నేషనల్ క్లీన్ ఎయిర్? ప్రోగ్రామ్" (చీజూా) కింద ఉన్న 130 నగరాల్లో వాయు నాణ్యత ప్రమాణాల ఆధారంగా ఈ సర్వే నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలు నగరాలు తమ స్థానాలను మెరుగుపరుచుకోగా, కొన్ని వెనుకబడ్డాయి. 10 లక్షలకు పైగా జనాభా 48 నగరాలు, 3-10 లక్షలలోపు జనాభా ఉన్న 42 నగరాలు, 3 లక్షలలోపు జనాభా ఉన్న 40 పట్టణాలకు ర్యాంకులు ప్రకటించారు. ఇందులో 10 లక్షలకు పైబడి జనాభా ఉన్న నగరాల్లో విజయవాడ గతేడాదితో పోలిస్తే 5 స్థానాలు మెరుగుపరుచుకుని 8వ ర్యాంకు సాధించింది. 2025 ర్యాంకులతో పోలిస్తే విశాఖపట్నం 4 స్థానాలు కోల్పోయి 21వ ర్యాంకుకు పడిపోయింది. 3-10 లక్షలలోపు జనాభా కేటగిరీలో గుంటూరు 4 స్థానాలు ఎగబాకి రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. గతేడాది 18వ స్థానంలో ఉన్న నెల్లూరు, ఈసారి ఏకంగా 9వ స్థానానికి చేరి టాప్-10 లో నిలిచింది. అనంతపురం ఒక స్థానం మెరుగుపరుచుకుని 35 నుంచి 34వ స్థానానికి చేరింది. కర్నూలు రెండేళ్లుగా ఎటువంటి మార్పు లేకుండా 29వ స్థానంలోనే యథాతథంగా నిలిచింది. రాజమహేంద్రవరం గతేడాది 12వ స్థానంలో ఉండగా, ఈసారి రెండు స్థానాలు కోల్పోయి 14కి పడిపోయింది. గతేడాది 23వ ర్యాంకలోపు జనాభా ఉన్న పట్టణాల కేటగిరీలో ఏలూరు నగరం అనూహ్యమైన ప్రగతిని సాధించింది. గతంలో 31వ స్థానంలో నిలిచిన ఏలూరు, ఈసారి ఏకంగా జాతీయ స్థాయిలో 4వ ర్యాంకుకు ఎగబాకింది. విజయనగరం గతంలో 8వ ర్యాంకులో ఉండగా, ఈసారి 6వ స్థానానికి ఎగబాకింది. శ్రీకాకుళం 16వ స్థానం నుంచి 11వ ర్యాంకుకు చేరుకుంది. చిత్తూరు గతంలో 29వ ర్యాంకులో ఉండగా, ఈసారి 26వ స్థానానికి మెరుగైంది. ఒంగోలు మాత్రం గతేడాది కంటే వెనుకబడి 21 నుంచి 25వ ర్యాంకుకు పడిపోయింది.

# దివాన్ చెరువు వద్ద భారీ మంటలు - రసాయన డ్రమ్ముల కలకలం



**తూర్పుగోదావరి జిల్లా :** రాజానగరం మండలం దివాన్ చెరువులో కెమికల్స్ డ్రమ్ములు కలకలం సృష్టించాయి. దివాన్ చెరువు సమీపంలో కెమికల్, యాసిడ్ నింపిన డ్రమ్ములను గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయారు. ఒక్కసారిగా ఆ డ్రమ్ముల నుంచి భారీగా మంటలు చెలరేగాయి. విపరీతమైన దుర్వాసన, పొగ రావడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. డ్రమ్ముల్లో రసాయనాలు నింపి పడేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా దివాన్ చెరువుకు సమీపంలోని కోమటి చెరువు వద్ద వందకు పైగా కెమికల్ డ్రమ్ములు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. వర్షం కురిస్తే అవి కరిగి చెరువులో కలిస్తే చేపలు, పశువుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థుల ఆందోళన: దివాన్ చెరువు పరిసరాల్లో కెమికల్ డ్రమ్ములను అక్రమంగా పడేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కెమికల్స్‌తో నిండిన డ్రమ్ములను జనావాసాలకు సమీపంలో పడేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలోని కోమటి చెరువు వద్ద మరో ప్రాంతంలోనూ వందకు పైగా కెమికల్ డ్రమ్ములు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో రసాయనాలతో నిండిన డ్రమ్ములు అక్కడ నిల్వ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అక్కడా అదే పరిస్థితి: దివాన్ చెరువు, కోమటి చెరువు పరిసరాల్లో ఉన్న కెమికల్ డ్రమ్ములపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాటిని అక్కడికి ఎవరు తీసుకువచ్చారు? రసాయనాలు ఏంటి? వాటిని ఎందుకు నిల్వ చేశారు? అనే వివరాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. కెమికల్ డ్రమ్ముల వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. కానీ దీన్ని త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జగన్ నాతో నీతులు చెప్పించుకునే స్థాయికి దిగజారారు



**అమరావతి, సెప్టెంబర్ 8:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి అమరావతికి వచ్చారు. తనను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు దస్తగిరి దంపతులు అమరావతికి వచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తనను చంపేస్తానని బెదిరించిన అధికారులే ఇప్పటికీ ఇబ్బంది పెడుతున్నారంటూ దస్తగిరి వ్యాఖ్యానించారు. జగన్ తనతో కూడా నీతులు చెప్పించుకునే స్థాయికి దిగ జారారంటూ దుయ్యబట్టారు. రాష్ట్రం గురించి మాట్లాడే ముందు సొంత బాబాయ్ కూతురికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివేకా కేసులో వాస్తవాలు, మనీలాండరింగ్‌పై సీఎంకు వివరాలు అందిస్తానని దస్తగిరి తెలిపారు. సిద్దార్థ్ లూథ్రా వద్ద తాను వకాలత్ తీసుకున్నట్టు నిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధమని.. నిరూపించలేకపోతే జగన్ రాజకీయాలు వదులుకుంటారా అంటూ సవాల్ విసిరారు. వివేకా కేసులో జగన్, భారతి దర్యాప్తు సంస్థలకు సహకరించాలని దస్తగిరి కోరారు.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com